RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 47 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 10 శనివారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ది హిందూ హడిల్స్ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు, అనుసరిస్తున్న విధానాలు దేశానికి దిశానిర్దేశం చేస్తున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. సామాజిక న్యాయంతో పాటు ఇతర అంశాల్లో తెలంగాణ మాడల్‌ను కేంద్ర ప్రభుత్వం కూడా అనుసరించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ది హిందూ పత్రిక నిర్వహించిన ది హిందూ హడిల్స్ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు ప్రశ్నలకు విడమరిచి సమాధానాలిచ్చారు. పెట్టుబడుల కోసం ప్రపంచ దేశాలు చైనా ప్లస్ వన్.. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో దానిని అందిపుచ్చుకోవాలన్న ఆలోచనతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని వాటిని సమగ్రంగా తెలియజేశారు. “మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మా ప్రభుత్వం విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనా రంగాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా అనేక వినూత్న ప్రణాళికలకు శ్రీకారం చుట్టాం. ప్రపంచ దేశాల్లోని అగ్రగామి నగరాలతో పోటీ పడాలన్నదే మా ఆలోచన.అందులో భాగంగానే నెట్ జీరో సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశాం. దేశంలోనే మొట్టమొదటిదిగా ఫ్యూచర్ సిటీకి రూపకల్పన చేశాం. ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను రద్దు చేశాం. 360 కి.మీ మేరకు రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించడమే కాకుండా తెలంగాణలో ప్రాంతాల వారిగా పారిశ్రామికీకరణకు సన్నద్ధమయ్యాం.రీజినల్ రింగ్ రోడ్డు లోపలి పరిధిలో పారిశ్రామిక పార్కులు, ఐటీ, ఎలక్ట్రిక్ వాహనాలు, అటోమొబైల్ ఇండస్ట్రీ, ఇతర పరిశ్రమలను ఆకర్షించే విధంగా మౌలిక సదుపాయాల కల్పించాలన్నదే ప్రయత్నం. డ్రైపోర్టు నిర్మాణం వంటి అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశాం.రాష్ట్రానికి 2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సాధించాం. ఇవన్నీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చుతాయి. మా ప్రభుత్వం సహేతుకమైన ప్రణాళికలతో పెట్టుబడులను ఆకర్షించేందుకు, పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, ఇతర రంగాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుంది.ప్రతి అంశాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలన్నదే ప్రయత్నం. ఇటీవల జపాన్ దేశ పర్యటన సందర్భంగా తెలుసుకున్న విషయాల మేరకు ఆ దేశానికి అవసరమైన మానవ వనరులను సమకూర్చడానికి వీలుగా తెలంగాణలో జపనీస్ భాషను నేర్పించాలని సంకల్పించాం. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ఉద్యోగ, రాజకీయ సర్వే దేశానికి ఒక మోడల్‌గా నిలిచింది. ఈ సర్వే సమాజాన్ని మరింత సమర్థవంతంగా గుర్తించి సేవలు అందించడంలో దోహదపడుతుంది. ఇది కేవలం బీసీల కోసమే కాదు. ఈ సర్వే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ ప్రజలకూ ఉపయోగపడుతుంది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ మాడల్‌ను అమలు చేయాలి. ఈ రకంగా అనేక కోణాల్లో తెలంగాణ రైజింగ్ మొదలైంది.తెలంగాణలోని వేర్వేరు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐసొలేషన్ గా సాగుతున్న విద్యను ఇంటిగ్రేట్ చేయడం ద్వారా పిల్లల్లో సోషలైజేషన్ ప్రక్రియకు చేపట్టాం. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఒక కీలకమైన నిర్ణయం.జనాభాలో దాదాపు 60 శాతమున్న వ్యవసాయ కుటుంబాలకు అండగా ఉండేందుకు అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 25 లక్షలకు పైగా రైతులకు 21,617 కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేశాం. రైతులకు ఏటా 12 వేలు ఇన్ పుట్ సబ్సిడీగా ఇస్తున్నాం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసే రాష్ట్రం కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నాం.అలాగే 67 లక్షల సభ్యులున్న స్వయం సహాయక సంఘాల మహిళలకు వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తిని అవకాశం, పాఠశాలల నిర్వహణ, యూనిఫామ్ వంటి బాధ్యతలన్నీ వారికే అప్పగించాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం.అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 59 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగ యువతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అనేక నిర్ణయాలు తీసుకున్నాం. స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రంలోని 105 ఐటీఐలను ఏటీసీలుగా మార్చుతున్నాం. ఇవన్నీ యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి మార్గాలను చూపించడంలో భాగంగా చేపట్టాం.డీలిమిటేషన్‌కు మేం వ్యతిరేకం కాదు. కానీ ముందు కేంద్ర ప్రభుత్వం ఆ ప్రక్రియకు సంబంధించి అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపి అందుకు ప్రాతిపదికను స్పష్టంగా వెల్లడించాలి. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం కావాలన్నదే మా డిమాండ్. అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్రాలను శిక్షించకూడదు. ఇది సామాజిక, రాజకీయ న్యాయానికి సంబంధించిన అంశం. అందుకే చర్చ జరగాలని అడుగుతున్నాం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో తొలుత ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, “మొదటగా నేను భారతీయ సైన్యానికి సెల్యూట్ చేస్తున్నాను. దేశాన్ని రక్షించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు. దేశ రక్షణ కోసం నిరంతరం కాపలాకాస్తోంది. ఈ సమయంలో అందరం సైనికులకు మద్దతు తెలపాలి” అని పిలుపునిచ్చారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- చట్టాలు ప్రజలను ఏకం చేయడానికి ఉపయోగపడాలి
- ఆవాజ్ రాష్ట్ర కమిటీ నాయకులు అబ్బాస్
- భారత రాజ్యాంగం - నేటి సవాళ్లు అంశంపై స్టడీ సర్కిల్






ఇబ్రహీంపట్నం, మే 9 ( నగరనిజం ) : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆవాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్ అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ లో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగము– నేటి సవాళ్లు అనే అంశంపై స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర కమిటీ నాయకులు అబ్బాస్ పాఠాన్ని బోధించి ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. అనంతరం అబ్బాస్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరుని పైన ఉంటుందని తెలియజేశారు. రాజ్యాంగం యొక్క మౌలిక సూత్రాలకు ఎలాంటి విఘాతము కలగకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి చట్టాలనైనా రాజ్యాంగానికి లోబడే రూపొందించు కోవాలన్నారు. రాజ్యాంగానికిలోబడే కోర్టులు, చట్టసభలు, వివిధ ప్రభుత్వ సంస్థలు నడుచుకోవాల్సి ఉంటుందన్నారు. చట్టాలు ప్రజలను ఏకం చేయడానికి ఉపయోగపడాలి, కానీ వారిని విడదీసే ఏ చట్టమైన సమాజ అభివృద్ధికి విఘాతంగానే భావించాలని తెలియజేశారు. రాజ్యాంగం ద్వారా కల్పించబడిన స్త్రీలకు సమానత్వ హక్కు, ఓటు హక్కు, చట్ట సభలలో, విద్యాసంస్థలలో రిజర్వేషన్లు మొదలగు ఎన్నో అంశాలు రాజ్యాంగం లేకుండా ఊహించుకో జాలము, కావున భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జంగయ్య, జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శులు కిషన్ చౌహాన్బా, బొడ్డుపల్లి రాములయ్య, బుగ్గరాములు, పెరిక మల్లేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బుగ్గరాములు, పబ్బతి ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఎలీషా, నాగేంద్రం, పరమేశ, హనుమంతు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసులు, కె వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీరామ ఆగ్రో ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు, తూడి మేఘారెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు

- వ్యవసాయ వరి కోత యంత్రాలకు సంబంధించిన అన్ని రకాల సామాగ్రి అందుబాటులో ఉండును



వనపర్తి జిల్లా: నగర నిజం మే 10 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు) పెబ్బేరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ఆగ్రో ఇండస్ట్రీస్ ను శుక్రవారం నాడు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలు ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది ఈ ఇండస్ట్రీస్ లో వ్యవసాయ ఉపకారణమైన వరి కోత యంత్రాలు, రోటవేటర్, కల్టివేటర్, డ్రోన్ పిచికారి యంత్రాలు, వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాల్ లాంటి అనేక రకాల ఉపకరణాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు నంద్యాలకు చెందిన కొండారెడ్డి, గద్వాలకు చెందిన దేవేందర్ రెడ్డి, మహబూబ్నగర్ కు చెందిన మహేశ్వర్ రెడ్డి, విజయ భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి లు కలిసి సంయుక్తంగా ఈ ఆగ్రో ఇండస్ట్రీస్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు ఈ ఇండస్ట్రీస్లో అన్నదాతలకు కావలసిన అన్ని రకాల యంత్రాలను పనిముట్లను అందుబాటులో ఉంటాయని నియోజకవర్గ పరిధిలోని అన్నదాతలు ఈ ఇండస్ట్రీషను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యేలు సూచించారుకార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్యం, వెంకట్రాములు, దయాకర్ రెడ్డి రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకట్రామిరెడ్డి, వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రైతు ఫిర్యాదులు భూ భారతి రెవెన్యూ సదస్సు లో వెంటనే పరిష్కరించాలి

- దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా: నగర నిజం మే 10 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం నాడు గోపాలపేట మండలంలోని ఎదుట్ల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ పాల్గొని అధికారులకు ఈ విధంగా సూచించారు భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను సూచించారు. రెవెన్యూ సదస్సులో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, భూ సమస్యలు ఉన్నవారు తగిన ఆధారాలు తీసుకువస్తే సహాయక కేంద్రంలో నమూనా ప్రొఫార్మా లో దరఖాస్తు పూరించి ఇస్తారని చెప్పారు.ప్రజలు తమ భూ సమస్యల పట్ల ఆందోళన పడాల్సిన అవసరం లేదని, భూ భారతి ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేయాలని, సక్సెషన్ కు సంబంధించి వెంటనే నోటీస్ లు జారీ చెయ్యాలని సూచించారు.ఎదుట్ల గ్రామంలో శుక్రవారం నాడు 28 దరఖాస్తులు వచ్చాయి. పైలెట్ ప్రాజెక్టుగా గోపాలపేట మండలాన్ని ఎంపిక చేసుకుని రెవెన్యూ మే , 5వ తేది నుండి మండలంలోని ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా నేటి వరకు 322 దరఖాస్తులు రావడం జరిగింది.ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్పేట తహసిల్దార్ పాండు, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అతి తక్కువ ఫీజులతో మెరుగైన వైద్యం అందించాలి

- ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు
- పట్నంలో శ్రీ ట్రైనిటాట్స్ చిల్డ్రన్స్, పాలీ క్లినిక్ హాస్పిటల్ ప్రారంభం



ఇబ్రహీంపట్నం, మే 9 ( నగరనిజం ) : అతి తక్కువ ఫీజులతో చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ట్రైనిటాట్స్ చిల్డ్రన్స్, పాలీ క్లినిక్ హాస్పిటల్ ను ఇబ్రహీంపట్నం ఏసీపి కేపీవీ రాజు ముఖ్య అతిథిగా హాజరై హాస్పటల్ నిర్వహకులు అంకిల్ల శ్రీకాంత్, కె.చైతన్య కుమార్, పి.వినోద్, తదితరులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ... తక్కువ ఫీజులతో చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రైవేట్ ఆస్పత్రులు వ్యాపార దృక్పథంతో కాకుండా మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నపిల్లలకు హాస్పిటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అన్ని వసతులతో కూడిన ఆస్పత్రిని ఈ ప్రాంతంలో నెలకొల్పడం అభినందనీయమన్నారు. ఇబ్రహీంపట్నంలో సామాన్యునికి సైతం అందుబాటులో ఉంటూ చిన్నారులకు ఏ సమయంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా 24 గంటలు డాక్టర్ కె.సరస్వతి ఎంబిబిఎస్ ఎండీ పీడియాట్రిషన్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇబ్రహీంపట్నంలో చిన్న పిల్లలకు చిన్న చిన్న సమస్యలు వస్తే హైదరాబాదుకు వెళ్లకుండా అనుభవజ్ఞులైన వైద్యురాలు వైద్యం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నపిల్లలు శ్రీ ట్రైనిటాట్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం హాస్పిటల్ నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం ఆస్పత్రి యాజమాన్యం ఏసీపీ రాజు, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ సహదేవరెడ్డి, డాక్టర్ జగన్, ఇందిరాల రమేష్, బర్ల జగదీష్, తాళ్ల మహేష్ గౌడ్, కప్పరి చందు, పోరెడ్డి అర్జున్‌రెడ్డి, కంబాలపల్లి రాంరెడ్డి, నరేందర్, అంకిల్ల ఆంజనేయులు, అంకిల్ల రవి, అంకిల్ల శ్రీనాథ్, ముత్యాల మహేందర్, ముదిగొండ అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సదస్సులతో భూసమస్యల పైన అవగాహన

- భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించవచ్చు..
- భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/నగర నిజం:భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ నేపథ్యంలో శుక్రవారం చిల్పిచేడ్ మండలం.. చందూర్ గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సు లను నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకున్నారు. భూ భారతిపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు.భూ భారతి చట్టం ద్వారా భూసమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను భూ సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దుకోవాలనిరైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు చిల్పిచేడ్ మండలం పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డుల తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సర్వే నంబర్ల మిస్సింగ్, పట్టా పాస్ పుస్తకాలు లేక పోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసు లు, హద్దుల నిర్ధారణ, పార్ట్ –బీ కింద చేర్చిన భూ ముల తదితర దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపా రు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కును పనితీరును కలెక్టర్‌పరిశీలించారు.

# ఫాసిజం, సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు

- హిట్లర్ ఫాసిజం, సామ్రాజ్యవాదాన్ని మట్టి కరిపించింది ఎర్రజెండా
- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్‌వెస్లీ
- జర్మనీలోని బెర్లిన్ నగరానికి హిట్లర్‌ను తరిమికొట్టింది
- సోవియట్ యూనియన్ స్ఫూర్తితో ఉద్యమాలు
- 20న దేశవ్యాప్త సమ్మెకు, 30న వ్యకాస ధర్నాలకు సీపీఐ(ఎం) మద్దతు
- భారత్, పాకిస్తాన్ యుద్ధ సమయంలో హైదరాబాదులో అందాల పోటీలా?
- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పోటీలను విరమించుకోవాలి
- సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలి
- ఇబ్రహీంపట్నంలో ఫాసిజంపై విజయం సాధించిన సందర్భంగా సెమినార్





ఇబ్రహీంపట్నం, మే 9 (నగరనిజం) : హిట్లర్ పాసింజం, సామ్రాజ్యవాదాన్ని మట్టి కరిపించి రష్యాలో ఎర్రజెండా ఎగిరేసిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. ప్రపంచ దేశాలను ఆక్రమించుకోవాలన్నా కుట్రగా జరిగిన హిట్లర్ దూకుడుకు ఎర్రజెండా అడ్డుకట్ట వేసిందన్నారు. రష్యాలో అడుగు పెట్టకుండా సోవియట్ యూనియన్ ఎర్రసైన్యం అడ్డుకొని కమ్యూనిస్టు నాయకత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చాయని గుర్తు చేశారు. హిట్లర్ పాసింజంపై నాటి సోవియట్ యూనియన్ ఎర్రసైన్యం విజయం సాధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. నియంత హిట్లర్ ప్రపంచంలోనే ఒక్కొక్క దేశాన్ని ఆక్రమించుకుంటూ రష్యాను కూడా ఆక్రమించుకునేందుకు చేసిన ప్రయత్నాన్ని 1945లో సోవియట్ యూనియన్, కమ్యూనిస్టు పార్టీల ఎర్రసైన్యం అడ్డుకట్ట వేశాయన్నారు. హిట్లర్ ను ఓడిరచిందన్నారు. ఈ తరుణంలో ఫాసిజం, సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, ప్రజలు సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులు, పాలకవర్గాలు హిట్లర్ నాజీయిజాన్ని పెంచి పోషించాయని తెలిపారు. కమ్యూనిజాన్ని లేకుండా చేస్తాడని ఆయనను ప్రోత్సహించి రష్యా, సోవియట్ యూనియన్ మీద దాడి చేయించడానికి పూనుకున్నాయన్నారు. హిట్లర్ పాసిజానికి వ్యతిరేకంగా రష్యాలో స్టాలిన్ నాయకత్వాన 2 కోట్ల మంది సోవియట్ యూనియన్ ప్రజలు, సైన్యం తిరుగుబాటు చేసి ప్రాణాలర్పించారన్నారు. ఈ పోరాటంలో 30 లక్షల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణాలు బలి ఇచ్చారన్నారు. 20 లక్షల మంది యూదులను ఊచకోత కోశారని తెలిపారు. అయినా రష్యా ప్రజలు పోరాట శక్తిని ప్రదర్శిస్తూ హిట్లర్ ఫాసిజాన్ని ఓడించి జర్మనీలోని బెర్లిన్ నగరానికి హిట్లర్‌ను తరిమికొట్టి అక్కడ ఎర్రజెండా ఎగురవేశారని వివరించారు. ప్రపంచంలోని సంపద, వనరులను కాజేయాలన్న హిట్లర్ కుట్రలను రష్యా ప్రజలకు అడ్డుకట్ట వేశారన్నారు. ఎర్రజెండాను కనుమరుగు చేయాలనుకోవడం పాలకపక్షాలు, నియంతృత్వ శక్తులతరం కాదన్నారు. ఈ తరుణంలో 8 గంటల పని విధానం కోసం ఎర్రజెండా నాయకత్వంలో ప్రజలు కొట్లాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. మళ్ళీ 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. సంఘాలు, సమ్మె హక్కులు లేకుండా చేస్తున్నారన్నారు. రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతు ఆత్మహత్యలు పెరిగాయని ఆందోళన వెలిబుచ్చారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని ఉద్యమాలు కొనసాగుతుంటే పని గంటలు తగ్గించడం మోడీ ప్రభుత్వ నియంతృత విధానాలకు నిదర్శనన్నారు. నిరుద్యోగం పెరుగుతోందని, విద్యా, వైద్యం అందడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు కావడం లేదన్నారు. ప్రపంచాన్నే గడగడలాడించిన హిట్లర్నే ఓడించిన శ్రామిక వర్గం, ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంతృత విధానాలను సైతం ఓడిస్తారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర అప్పులతో దివాలా తీసిందని చెప్తున్నా ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు తెలియదా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని దేవుళ్ళపై ఓట్లేసి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ వాగ్దామాలను అమలు చేయకపోతే తగిన గుణపాఠం రాష్ట్ర ప్రజలు చెప్పక తప్పదన్నారు. ఉగ్రవాద చర్యలను సీపీఐ(ఎం) ఖండిస్తుందన్నారు. ఈ తరుణంలో భారత్, పాకిస్తాన్ కు మధ్య యుద్ధం కొనసాగుతుండగా ఆర్థిక సంక్షోభ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ తరుణంలో ప్రపంచ దేశాలు సమైక్యంగా ఉగ్రవాదాన్ని అనుచివేసి శాంతిని నెలకొల్పే ప్రయత్నం చేయాలని సూచించారు.

**• అందాల పోటీలు అవసరమా ?**

ఓవైపు భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం కొనసాగుతుండగా హైదరాబాదులో అందాల పోటీలు నిర్వహించడం సరికాదని జాన్ వెస్లీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను దేశ ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి కల్పించొద్దని ప్రభుత్వానికి సూచించారు. వెంటనే హైదరాబాద్ లో జరగాల్సిన అందాల పోటీలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**• దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు..**

ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని జాన్ వెస్లీ తెలిపారు. అదే విధంగా ఈనెల 30న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే ధర్నాలకు సైతం మద్దతు ప్రకటిస్తుందన్నారు. రైతులు, కూలీలు, వ్యవసాయ కార్మికులు, కార్మిక వర్గం ఈ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని, ప్రజలను చైతన్యం చేస్తూ, శ్రామికవర్గ పోరాటాలను ముందుకుతీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, సామెల్, జగదీష్, ఈ నర్సింహ, జగన్, చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు ఆలంపల్లి నర్సింహ, శ్యామ్ సుందర్, కీసర సర్సిరెడ్డి, కిషన్, గోరెంకాల నర్సింహా, పి జగన్, సుమలత, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డులో పేరు మార్చండి

- అధికారులకు విన్నవించిన మాల చిట్టెమ్మ

నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 9:తన ఆధార్ కార్డులో పేరు మార్చాలని మాల చిట్టెమ్మ భర్త లక్ష్మప్ప ఒక ప్రకటనలో అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా తన ఆధార్ కార్డులో శ్రీదేవి భర్త లక్ష్మప్ప, 2-24 వడిచర్ల మండల్, బొమ్మరాస్పేట్ మండలము, తెలంగాణ రాష్ట్రం పేరుపై ఉన్న ఆధార్ కార్డులో సవరణ చేసి మాల చిట్టెమ్మ భర్త మాల లక్ష్మప్ప 2-24వడిచర్ల, బొమ్మరాస్పేట్ మండల్, తెలంగాణ రాష్ట్రంగా మార్చాలని అధికారులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# మాత శిశు ఆరోగ్య కేంద్రం లో సహజ ప్రసవాలు సంఖ్యను పెంచుతూ గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు.



మెదక్ బ్యూరో/ నగర నిజంసిద్దిపేట 09 మే 2025శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి డాక్టర్ లు అందిస్తున్న సేవలను పరిశీలించారు.

**• జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....**

ఈ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నెలకు 350 నుండి 400 వరకు ప్రసవాలు జరుగుతున్నట్లు ప్రసవాలలో సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ పేషంట్లతో అన్యోన్యంగా డాక్టర్లు మెలగాలని తెలిపారు. ఈ హాస్పిటల్ వాతావరణం బాగుంది కాబట్టి పేషెంట్స్ కు ఇంకా మెరుగైన సేవలు అందించడానికి హాస్పిటల్ యాజమాన్యం కొన్ని సౌకర్యాలు కావాలని కోరాగా అందులో ముఖ్యంగా బ్లడ్ బ్యాంక్, పేషెంట్లు కూర్చోవడానికి బెంచీలు, టేబుల్స్, మరుగుదొడ్లు ఇతర అన్నిటికీ పరిగణలోకి తీసుకుని సాంక్షన్ ఇచ్చి వేగంగా పనులు పూర్తి చేస్తాం. అలాగే మేటర్నల్ ఐసీయూ సేవలు మెరుగుపరచడానికి ఒక అనస్థటిస్ ఉంటే బాగుంటుందని నివేదికను సైతం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి అనస్థటిస్ ఎక్కువ సంఖ్యలో ఉంటే మెరుగైన సేవలు అందించడానికి ఎంతో సులభంగా ఉంటుందని తెలిపారు.అనంతరం జగదేవ్పూర్ మండలంలోని మునిగడప గ్రామ పరిధిలోగల పలుగడ్డ శివారులోగల సుమారు 400 ఎకరాల టీజీఐఐసి ల్యాండ్ ను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ల్యాండ్ మ్యాప్ లో అందించాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. ల్యాండ్ చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ చంద్రకళ, డిసి హెచ్ ఓ అన్నపూర్ణ, తాసిల్దార్ ఇతర విభాగాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో :నగర నిజం, 09 మే -2025తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నేడొక ప్రకటన లో తెలిపారు

**• ఆసక్తి గల అర్హులైన**

అభ్యర్థులు..తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని...ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు

**• అభ్యర్థుల అర్హతలు**

ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో
ఐటీఐ (డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్)
డిప్లొమా (సివిల్)
బి.టెక్ (సివిల్)లేదా ఇతర సమానమైన అర్హత

**• దరఖాస్తు విధానం**

దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు.
దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే)

**• ఫీజు వివరాలు**

అభ్యర్థులకు రూ.10,000/-
అభ్యర్థులకు రూ.5,000/-
అభ్యర్థులకు రూ.2,500/-

లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని... అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704443476, 9398987337 నంబర్లకు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# వ్యవసాయంలో రసాయనాలు తగ్గించాలి

- శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి
- రైతు కమిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములునాయక్
- పోల్కంపల్లిలో రైతు ముంగిట్లో - శాస్త్రవేత్తలు సదస్సు



ఇబ్రహీంపట్నం, మే 9 ( నగరనిజం ) : రైతులు రసాయనాలను, యూరియా వాడకాన్ని తగ్గించాలని తెలంగాణ రైతు కమిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములునాయక్ పేర్కొన్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు... రైతులు ఎరువులను, పురుగుమందులను అవసరం మేరకే వాడుకుంటూ, నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పంటల సాగులో సరైన చర్యలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. యూరియా వాడకం తగ్గించడం వల్ల నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. పంట మార్పిడి చేయడం వల్ల చీడపీడలను తగ్గించవచ్చని తెలిపారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచనల మేరకు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. నాణ్యమైన విత్తనాలను వేసుకొని ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసి అధిక దిగుబడితో రైతులు లాభాలు పొందాలని సూచించారు. పంట మార్పిడి పాటించి, సుస్థిర ఆదాయాన్ని పొందాలని సూచించారు. చెట్లను పెంచి, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సునీత, శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి విద్యాదరి, శ్రావణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# రైతు ముంగిట శాస్త్రవేత్తలు అవగాహన- ఆధునిక సాగు

- పంటల మార్పిడి విధానాన్ని పాటించాలి



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్:. నీటి ఆదాను పాటించి పంటల మార్పిడి విధానాన్ని అనుసరించాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.శుక్రవారం మనోహరాబాద్ మండలం జీడిపల్లిలో వ్యవసాయ శాఖవారు నిర్వహించిన రైతు ముంగిట శాస్త్రవేత్తలు అవగాహన- కార్యక్రమంలో వారు ఆధునిక సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ సీనియర్ శాస్త్రవేత్తలు కే శ్రీనివాస్, వినయ్ మరియు వ్యవసాయ అధికారులు రఘునాథ్ , విజయలక్ష్మి,మండల వ్యవసాయ అధికారిని స్రవంతి, ఏఈఓ నరేందర్ , సచిన్ , మండల యూత్ ప్రెసిడెంట్ నవీన్ మరియు రైతులు పాల్గొన్నారు.శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పంటల గురించి యూరియా వాడకం గురించి పంటల మార్పిడి గురించి చెట్ల నాటడం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది, అదేవిధంగా రైతులు కూడా తమ సందేహాన్ని అడిగి తెలుసుకున్నారు.

# తూప్రాన్ డివిజన్‌లో రెండున్నర లక్షల క్వింటాల్ల వడ్ల కొనుగోలు

- మొత్తం 80 కేంద్రాల ద్వారా కొనుగోలు
- చేగుంట లో అత్యధిక కొనుగోలు



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్: డివిజన్ పరిధిలో గల ఆరు మండలాల్లో మొత్తం 81 వడ్ల కొనుగోలు కేంద్రాలకు గాను 80 కేంద్రాలలో వడ్ల కొనుగోలు ప్రారంభమైనదని, మనోహరాబాద్ మండలంలోని పోతారం కేంద్రంలో వరి కోతలు ఇంకా మొదలుకాలేనందున వడ్ల కొనుగోలు ఇంకా ప్రారంభించలేదని తూప్రాన్ ఆర్డీవో శ్రీ జయ చంద్రా రెడ్డి తెలిపారు. నిన్నటివరకు చేగుంట మండలంలో మొత్తం 27 కేంద్రాలలో అత్యధికంగా సుమారు లక్షా మూడు క్వింటాలు ధాన్యం సేకరణ జరిగినదనీ, వెల్దుర్తి మండలంలో 22 కొనుగోలు కేంద్రాలలో 65 వేల క్వింటాలు , నార్సింగి మండలంలో 11 కేంద్రాలలో 44267 క్వింటాలు , మాసాయిపేట మండలంలోని 6 కేంద్రాలలో 16351 క్వింటాలు , తూప్రాన్ మండలంలో 11 కేంద్రాలలో 17112 క్వింటాలు కొనుగోళు ్ళ పూర్తి అయినాయని ఆర్డీవో తెలిపారు. డివిజన్ లోని రెవిన్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ వడ్ల కొనుగోలు సజావుగా జరిగేటట్లు చర్యలు తీసుకుంటున్నారని ఆర్డీవో తెలిపారు. పౌర సరఫరాల శాఖా వారి వెబ్సైట్ అయిన ఓ .పి .ఎం.స్ లో కొనుగోళ్ల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయిస్తూ, రైతుల ఖాతాలలో ఎప్పటికప్పుడు డబ్బులు జమా అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారని, జిల్లా కలెక్టర్ గారి నిరంతర పర్యవేక్షణలో అన్ని ప్రభుత్వ శాఖ ల కృషి వలన రికార్డ్ సమయం లో రెండున్నర లక్షల క్వింటాల్ ధాన్య సేకరణ సాధ్యం అయిందని ఆర్డీవో తెలిపారు.

## ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందేలా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలీ : రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మధ్యలో పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశం..



మెదక్ బ్యూరో/ నగర నిజం: సిద్దిపేట 7 మే 2025.బుధవారం రాష్ట్ర మంత్రివర్యులు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ లతో కలిసి జిల్లాలో అకాల వర్షాల వల్ల పంట నష్టం, సన్న బియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక, వేసవి కాలం నేపధ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు, విద్యుత్ లేకుండా జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్య వ్యక్తులకు, ప్రతి పేదవారికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచితంగా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ కిరణం తదితర పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా పేదలలో నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. ప్రకృతి చర్యలను మనం ఆపలేమని ప్రకృతి వైపరీత్యాలనుండి రైతుల్ని మనం కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు త్వరగా పేమెంట్ జరిగేలా చూడాలని, అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని నష్టం వివరాలను త్వరగా ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. వర్షాకాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్లో చలామణి కాకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు. ఆయిల్ ఫామ్ జిల్లా రైతులకు వరమని జిల్లాలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్నందున వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పెద్ద రైతులను ఒప్పించి ఆయిల్ ఫామ్ పంటను పండించేలా మోటివేట్ చేసి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నేలపాలని అన్నారు. డివిజన్ల వారీగా రైతులతో ఆయిల్ ఫామ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, పెయింటింగ్ వేయని అంగన్వాడీలకు సందేశాత్మకమైన మరియు పిల్లల ఆకట్టుకునే రంగుల బొమ్మలతో పెయింటింగ్ వేయాలని అన్నారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో 90 శాతం పైన మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించేందుకు వేదికను ఏర్పాటు చేయాలని అన్నారు. డబుల్ లైన్ రోడ్లకు ఇరువైపులా ఈత, తాటి మరియు ఇతర పండ్లను ఇచ్చే మొక్కలను నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా వచ్చే వేసవికి కూడా ఇప్పుడే ప్రణాళికలు వేయాలని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కు బదులుగా స్టీల్ మరియు మట్టితో కూడిన బాటిల్స్, ప్లేట్లు, గ్లాసులు, కుండలను ఉపయోయించేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గరిమ అగ్రవాల్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ, డిఆర్ఓ, డిపిఓ, డిఈఓ, బిడబ్ల్యుఓ, డిసీఎస్ఓ, డిఎంసివిల్ సప్లై జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, విద్యుత్ శాఖ జిల్లా అధికారి, ఎల్డిఎం తదితరులు పాల్గొన్నారు.

## జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి సత్కారం



ఇబ్రహీంపట్నం, మే 9 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ లను బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం పార్టీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ స్థితిగతులపై, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఏనుగు భరత్ రెడ్డి, సీనియర్ నాయకులు మంద సురేష్, కాలే గణేష్, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యూకో బ్యాంక్ మేనేజర్ ప్రజల మన్నన పొందిన ఉదయ్ బాబు



మొయినాబాద్,09(నగర నిజం) మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యూకో బ్యాంక్ చిలుకూరు బ్రాంచ్ మేనేజర్ గారు గత మూడు సంవత్సరాల నుండి ఎనలేని సేవలు అందించి ప్రతి ఒక్కరితో ప్రేమ భావంతో మాట్లాడుతూ బ్యాంకుకు వచ్చినటువంటి ప్రతి కస్టమర్ యొక్క సమస్యను వెంటనే తీర్చేవాడు మంచి ఉన్నతమైన మనస్తత్వం కలిగినటువంటి బ్యాంక్ మేనేజర్ ఉదయ్ బాబు గారు ఈరోజు చిలుకూరు బ్యాంకు నుంచి బెంగళూరుకు ట్రాన్స్ఫర్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గారిని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య వర్మ గారు ఫోన్ ద్వారా వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మరియు వికలాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు యూకో బ్యాంక్ మేనేజర్ ఉదయ్ బాబు గారిని శాలువాతో సన్మానించి వీడ్కోలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి నరసింహ చారి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ప్రతినిధులు ఈ జ్ఞానేశ్వర్ పరమేష్ గౌడ్ దశరథ మరియు బ్యాంకు సిబ్బంది కావ్య,భావన, స్వప్న మరియు శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## యూకో బ్యాంక్ మేనేజర్ ఉదయ బాబు కుమార్ బదిలీకు ఘనంగా వీడ్కోలు





మొయినాబాద్ మున్సిపాలిటీ ,మే 9(నగరనిజం) గత మూడు సంవత్సరాలుగా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు యూకో బ్యాంక్ మేనేజర్ గా తన వంతు విశేష సేవలు అందించితోటి సిబ్బందితో పాటు, స్థానికంగా ప్రజాధరణ పొందిన ఉదయ బాబు కుమార్ బదిలీపై బెంగళూరుకు ట్రాన్స్ఫర్ కావడం జరిగింది. కాగా స్థానిక నేతలు,సిబ్బంది, గ్రామస్తులు వారి సేవలను గుర్తు చేసుకుంటూ ఉదయ్ కుమార్ ను శాలువాలతో బొకేతో సన్మానించి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం ఘనంగా సన్మానించడం జరిగింది. మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఇంతటి విశేష సేవలు అందించి ప్రజాదరణ పొందిన యూకో బ్యాంక్ మేనేజర్ బదిలీపై వెళ్లడం సర్వసాధారణం అయినప్పటికీ మాకు గ్రామస్తులకు రైతులకు ఒకంత బాధగా ఉందని తెలియజేశారు. ఎంతటి బాధ్యతాయుతంగా పనిచేసినప్పటికీ ఉద్యోగ బదిలీ విరమణ సర్వ సాధారణమని, రైతులకు ప్రజలకు, అందరికీ అందుబాటులో ఉంటూ బ్యాంకు సేవలను ప్రజల చేరువకు అందిస్తూ మండల స్థాయిలో తలలో నాలుకగా మెలిగిన ఉదయ్ బాబు కుమార్ బదిలీపై వెళ్లడం బాధాకరం అయినప్పటికీ ఆయన సేవలు ఆదర్శప్రాయంగా ఉంటాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో.. చిలుకూరు మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ ఆంద్రు, మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు, సుభాష్ గౌడ్, గోల్డ్ అప్రైజర్ జ్ఞానేశ్వర్ చారి, క్యాషియర్ స్వప్న, అసిస్టెంట్ మేనేజర్ కావ్య, భావన, యాదయ్య గౌడ్ దర్శన్, దర్గా ప్రభు, ఆంజనేయులు గౌడ్,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **టుబ్యాక్టమి 15000 మాత్రమే, అన్ని ల్యాబ్ టెస్టులపై 50 శాతం తగ్గింపు**
- **మేస్ ఆసుపత్రి బృందం, ప్రత్యేక వైద్యులు హస్మా మహమ్మద్ యూసఫ్ అలీ**

మొయినాబాద్ మున్సిపాలిటీ మే( నగర నిజం)మొయినాబాద్ మున్సిపాలిటీలోని మెస్ మెటర్నిటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ లో ఆదివారం నిర్వహించే మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు అస్మా మహమ్మద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం మునిసిపాలిటీ కేంద్రంలోని మేస్ మెస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరంలో టుబ్యాక్టమి సేవాలు మే నెలలో కేవలం 15 వేల రూపాయలకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. మరియు గైనకాలజీ,మెటర్నిటీ, న్యూట్రీషియన్, పెడియాట్రిక్ డాక్టర్స్ కన్సల్టేషన్ ఉచితంగా ఉంటుందని తెలిపారు. మరియు అన్ని రకాల ల్యాబ్ టెస్టులపై 50% తగ్గింపు ఉంటుందని తెలిపారు. 24 గంటలు ఎమర్జెన్సీ ఐపిడి,ఐఓపిడి, గైనకాలజీ, మెటర్నిటీ,పెడియాట్రిక్, అప్పుడే పుట్టిన పిల్లలకు అత్యధిక సేవలు, కేర్, పూర్తిగా డయాగ్నొస్టిక్ ఫార్మసీస్, మరియు ల్యాబ్ టెస్ట్ ఈ సి జి అల్ట్రా సౌండ్ సేవలు నిత్యం అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కావున మహిళలు చిన్నారులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆదివారం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. అడ్రస్ చేవెళ్ల బస్టాండ్, జాం జాం బేకరీ పక్కన, మేధా హాస్పిటల్ ఎదురుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9390740547 ఫోన్ నెంబర్ సంప్రదించాలని సూచించారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులు

- **టీయూడబ్ల్యూజే వినతిపై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి హామీ**

మొయినాబాద్ మున్సిపాలిటీ మే09 (నగర నిజం)రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను జారీ చేసేందుకు సత్వర చర్యలు చేపడతామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. దీనస్థితిలో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డులను అందించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ శుక్రవారం నాడు మంత్రిని కోరారు. గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు చేపడతామని హామీ మురళి నాయక్ వీర మరణం పోందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



ఖమ్మం: మే 9, ( నగర నిజం ప్రతినిధి ):ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం కళ్ళి తండా గ్రామానికి చెందిన జవాన్ మురళి నాయక్ మృతి పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..జమ్ము కాశ్మీర్ సరిహద్దులో పాకిస్థాన్ సైన్యం కాల్పుల్లో మరణించిన మురళి నాయక్ వీర మరణాన్ని యావత్ భారతదేశం గుర్తుంచుకుంటుంది..దేశం కోసం మురళి నాయక్ త్యాగం వెలకట్టలేనిదన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం నగర అష్టదిక్కుల వైపు ఉన్న ఆంజనేయ స్వామివారి ఆలయాల విశిష్టత కరపత్రం ఆవిష్కరణ



ఖమ్మం: మే 9, ( నగర నిజం ప్రతిని ):ఖమ్మం కాల్వ ఒడ్డు శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి ఆలయం నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం నగర అష్టదిక్కుల వైపు ఉన్న ఆంజనేయ స్వామివారి ఆలయాల విశిష్టత కరపత్రలను ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా అధ్యక్షులు బోనాల రామకృష్ణ మాట్లాడుతూ కలియుగంలో మానవాళి అందరూ జన్మసార్థకం చేసుకోవడానికి ఉన్నది ఒకటే మార్గం భగవన్నామస్మరణం మాత్రమే మనదేశ సైన్య స్వీయ రక్షణ కొరకు మే నెల 22 గురువారం శ్రీ హనుమాన్ జయంతి వరకు ప్రతి గుడిలో , ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా ఒకసారైనా చదవండి మన స్తంభాద్రి నగరానికి ఒక ప్రాముఖ్యత ఉన్నది సాక్షాత్తు ఆంజనేయస్వామి వారు ప్రజల క్షేమం కోరి అష్టదిక్కులలో స్వయంభూగా వెలసి ఉన్నారు , ప్రతీ నెల స్వామివారి జన్మ నక్షత్రమైన పూర్వాభాద్ర రోజు ఈ ఆలయాలు దర్శనం చేసుకొని తరించండి అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా ధర్మ ప్రసార వేంకట రాణా ప్రతాప్, జిల్లా సత్సంగ వనం రామ కిషన్, మహిళ ప్రముఖ నాగమణి ,దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, అర్చకులు ఎస్ బి కృష్ణమాచార్యులు ఎన్ హరికృష్ణ శర్మ , ఫణి ఆచార్యులు బి రాజారావు ముడుంబై పవన్ కుమార్ చార్యులు శేఖర్ శర్మ చిట్టా రాధాకృష్ణ శర్మ ప్రసాద్ శర్మ శ్రీనివాస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

## బీజేపీ పార్టీ శ్రేణుల దిశానిర్దేశ కార్యక్రమం



ఖమ్మం: మే 9, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం మూడవ పట్టణం భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దార్ల మల్లీశ్వరి ఆధ్వర్యంలో రత్న గార్డెన్స్ నందు సంఘటన సంరచన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా ఖమ్మం మూడో పట్టణ ఇన్చార్జి నల్లగట్టు ప్రవీణ్ పాల్గొని పోలింగ్ బూత్ కమిటీలు మరియు మండల కమిటీలు పూర్తిచేయాలని బీజేపీ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పిట్టల వెంకటనరసయ్య కొనతం లక్ష్మీనారాయణ అంకతి పాపారావు ఈదుల వీరభద్రం ఆర్ వి ఎస్ యాదవ్ శాసనల సాయిరాం దార్ల శంకర్ జంగిలి రమణా గోనెల శివ రేపాకుల సైదులు డోనువాను దాస్ సాయిదాభాయి కొమ్మ మధు తురక శ్రీకాంత్ శీలం శ్రీకాంత్ రాహుల్ మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది .

## లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్

## ఎస్ఎస్సీలో మార్కుల ప్రభంజనం

### స్టేట్ మూడవ ర్యాంక్ సాధించిన విద్యార్థిని జి. శ్రీజ రెడ్డి




సరూర్నగర్/నగరనిజం : సరూర్నగర్ హుడా కాంప్లెక్స్ లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ ఎస్ఎస్సి లో మార్కుల ప్రభంజనం సృష్టించింది. 25 ఏళ్ల క్రితం స్థాపించిన లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్ బ్రాంచ్ లో ఎస్ఎస్సి ఫలితాల్లో వేలాదిమంది విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందారు. ఆ విద్యార్థులు ప్రపంచ దేశాలలో ఉన్నతమైన స్థాయిలో ఉన్నందుకు గర్వపడుతూ 2024- 25 సంవత్సరంకు గాను 10వ తరగతిలో విద్యార్థిని శ్రీజా రెడ్డి 594 మార్కులతో తెలంగాణ రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచింది. అదే విధంగా ఎస్. లక్ష్మీ భవాని 587 మార్కులు, ఎస్. సాస్య 583 మార్కులు, ఎ. జాహ్నవి 581, ఆర్. అక్షయ 580 మార్కులు, జి గాయత్రి దేవి 560 మార్కులు సాధించారు. పాఠశాలకు 100% ఉత్తీర్ణత లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ చైర్మన్ కడారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఉత్తమమైన 594 మార్కులు సాధించిన విద్యార్థిని శ్రీజా రెడ్డికి అదే స్థాయిలో ఉన్నతమైన మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. గత 25 ఏళ్ల నుండి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్, కర్మన్ ఘాట్, బడంగ్పేట్ బ్రాంచిలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మానవతా విలువలు కలిగినటువంటి విద్యను బోధిస్తూ, సమాజంలో ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి వారి బంగారు భవిష్యత్తుకు చక్కటి మార్గాన్ని సూచించడానికి టెక్నాలజీకి అనుగుణంగా ఉత్తమమైన శిక్షణ అందిస్తూ వారి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ కడారి మాధవి మాట్లాడుతూ ఈ ఫలితాలు ఈ విధంగా రావడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. తదనంతరం అకాడమిక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మజా రెడ్డి మాట్లాడుతూ 2024- 25 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో 3వ ర్యాంకు సాధించినందుకు శ్రీజా రెడ్డికి అభినందనలు తెలిపారు. మిగతా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, తమ పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అంకితభావంతో విద్యను బోధించినటువంటి ఉపాధ్యాయులందరికీ కూడా అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. తర్వాత విద్యార్థిని శ్రీజ రెడ్డి మాట్లాడుతూ తనను మా తల్లిదండ్రులు ఉన్నతమైన భావాలు కలిగినటువంటి పాఠశాలలో నర్సరీ నుండి పదో తరగతి వరకు చదివించినందుకు గాను ఈ ఉత్తమమైనటువంటి ఫలితం నాకు లభించిందని భవిష్యత్తుకు నా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకునేందుకు సహకరించిందని పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంటర్మీడియట్ లో ఎంసెట్లో మంచి మార్కులు సాధించి సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని సాధించాలనేదే తన అభిలాష అని తెలిపారు.

నగరనిజం


10 శనివారం,మే,2025

# శ్రీమద్ దయానంద వేద విద్యాలయ గురుకుల్ లో సమ్మర్ క్యాంప్ కొనసాగుతుంది





మలక్పేట్/నగర నిజం : మలక్పేట్ నియోజకవర్గం లోని దయానంద్ నగర్ లో శ్రీమద్ దయానంద వేద విద్యాలయ గురుకుల్ లో సమ్మర్ క్యాంప్ కొనసాగుతున్నది. ఈ సందర్భంగా గురుకుల్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ క్యాంపులో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుండి పాల్గొంటారని అన్నారు. ఈ క్యాంపులో మొత్తం దాదాపుగా వందమందికి పైగా పిల్లలు పాల్గొన్నారని అన్నారు. ఈ క్యాంపు 10 రోజులు కొనసాగుతుందని అన్నారు. ఆ తర్వాత సర్టిఫికెట్లు అందజేస్తామని అన్నారు. ఈ క్యాంప్ ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశం భారత దేశ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు, దాని గొప్పతనాన్ని యువతకు నేర్పించి రానున్న తరాలకు అందించడం అని అన్నారు. దాంతోపాటు వ్యక్తిత్వ వికాస తరగతులు కొనసాగిస్తామని, దేశభక్తి గురించి ఆనాటి స్వతంత్ర సమరయోధుల తెగువ గురించి నేర్పిస్తామని తెలిపారు. అలాగే దేహ దారుడ్యానికి కరాటే, మలకంబ్, రస్సి మలకంబ్ మానసిక ఉల్లాసానికి యోగ, యజ్ఞం, అగ్నిహోత్రం నేర్పిస్తామని అన్నారు. క్యాంప్ కాకుండా మామూలుగా ఈ మా గురుకుల్లో పిల్లలకు ఉదయం సూర్య నమస్కారాలు, యజ్ఞాలు, వేద మంత్రాలు వివిధ శిక్షణ తరగతులు నేర్పిస్తామని అన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9032320260, 6303102407 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్యా దంజయ్ ఆర్య, హరికృషన్ రెడ్డి వేద అలంకార్, నిజామాబాద్ వేద మిత్ర, వేదమిత్ర హైదరాబాద్, సంజయ్ పాండే, శ్రద్ధాబాద్ అశోక్ కుమార్ ఆర్య, పాల్గొన్నారు..





# నాగోల్ లో ఎం.జె ఫుడ్ కోర్ట్ లో సరికొత్త రుచితో బిర్యానీ, చైనీస్ ఫాస్ట్ ఫుడ్ లభ్యం




నాగోల్ /నగర నిజం : నాగోల్ యూనియన్ బ్యాంక్ పక్కన భారత్ బంక్ ఎదురుగా ప్రొప్రైటర్ మణుహుర్ ఖాన్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఎం.జె ఫుడ్ కోర్ట్ లో సరికొత్త రుచితో బిర్యానీ, చైనీస్ ఫాస్ట్ ఫుడ్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొపరైటర్ మణుహుర్ కాన్ మాట్లాడుతూ మావద్ద సూచి శుభ్రతతో సరికొత్త రుచితో బిర్యానీ, ఫాస్ట్ ఫుడ్ అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. అలాగే మా వద్ద కూల్ డ్రింక్స్ కూడా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఒక్కసారి ఇక్కడికి వస్తే మరొకసారి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. జొమాటో లో కూడా మా సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పార్టీ ఆర్డర్లు కూడా తీసుకుంటామని అన్నారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 7097401120 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.



NN NEWS
నగరనిజం

NN NEWS

నగర నిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE